



జెండా ఎగురవేసి బాలోత్సవాన్ని ప్రారంభిస్తున్న దిశ డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు







మార్కుల వేటలో బందీ అయిన బాల్యానికి ఆటవిడుపు దొరికింది. పుస్తకాలతో కుస్తీ పట్టిన చిట్టి చేతులు సేదదీరాయి. నాలుగుగోడల మధ్య నిలిచిన సృజనాత్మకత ప్రపంచానికి తెలిసింది. ఆసాంతం ఆ'బాల'గోపాలోత్సవం కనులముందు సాక్షాత్కారం అయ్యింది. ఆటపాటలు, నృత్యరూపాలు, కళానైపుణ్యాలు, అద్భుతమైన తెలివితేటలతో చిన్నారులు చూపరులను సమ్మోహితులను చేశారు. కళాత్మక ప్రదర్శనలు కనులవిందు చేస్తే... సైన్సు ప్రదర్శనలు ఆలోచింపజేశాయి. వ్యాసరచన వకృత్వ పోటీలు మొదడుకు పదునుపెట్టాయి. ఇలా వందలాది మంది చిన్నారులు ఒక్క చోట చేరి చేసిన సందడి 'అనంతపండుగ'ను తెచ్చింది. అనంతపురం ఆర్ట్స్ కళాశాల ఎగ్జిబిషన్ మైదానం వేదికగా జరుగుతున్న అనంత బాలోత్సవాలు-3 శుక్రవారం నాడు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. మూడు రోజుల పాటు అనంత బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఈ పిల్లల పండుగలో జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది విద్యార్థులు, చిన్నారులు పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించారు.

అనంతం...బాలోత్సవం..!

◆ ఉత్సాహంగా ప్రారంభమైన 'పిల్లల పండుగ' ◆ కోలాహలంగా 'అనంత బాలోత్సవాలు'

◆ ఆకట్టుకున్న ప్రదర్శనలు ◆ నృత్యాలతో కనులవిందు

◆ ఆలోచింపజేసిన సైన్స్ నమూనాలు ◆ తరలొచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

◆ కిటకిటలాడిన ఆర్ట్స్ కళాశాల మైదానం ◆ ఉదయం నుంచి సాయంత్రం వరకు తగ్గని సందడి



తన కుమారున్ని అల్లూరి సీతారామరాజు వేషధారణలో బాలోత్సవంకు తీసుకొచ్చిన ముస్లిం మహిళ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంత బాలోత్సవం.. పిల్లల పండుగు అనంతపురం నగరంలో ప్రారంభమైంది. మూడు రోజులపాటు పిల్లలు ఆటపాటలతో చిందులేయడమే కాకుండా, తమ విజ్ఞానాన్ని ప్రదర్శించే పోటీలు ఆరంభమయ్యాయి. మొదటి రోజు జరిగిన ఈ పోటీలతో ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఉత్సహపూరిత వాతావరణం నెలకొంది. రంగురంగుల దుస్తులతో కొంత మంది విద్యార్థులు విచిత్ర వేషధారణలో రాగా, సాంప్రదాయ దుస్తులైన లంగా వోని వేసుకుని మరికొంత మంది జానపద పాటలు పాడారు. రాణి రుద్రమదేవి వేషంతో ఒకరు తమ నటనా ప్రావీణ్యాన్ని ప్రదర్శించగా, తన కుమారుడిని అల్లూరి సీతారామ రాజు వేషంలో కాషాయ వస్త్రాలు ధరింపజేసి ముస్లిం తల్లి బుర్కాలో రావడం కనువిందు చేసింది. తమపిల్లల ప్రతిభా పాటవాలను చూసి మురిసిపోయే తల్లులు కొందరు ఆవరణంలో కనిపించగా, తమ పాఠశాల విద్యార్థి మెరుగైన ప్రదర్శన చేయాలని మరికొంత మంది ఉపాధ్యాయులు ఆరాటపడటం అక్కడ కనువిందు చేసిందనే చెప్పాలి. ఆర్ట్స్ కళాశాల మైదానం మొత్తం పిల్లల పండుగతో కళకళలాడింది.



బాలోత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న బాలోత్సవ కమిటీ అధ్యక్షురాలు కెఎం.షమీమ్

అట్టహాసంగా ప్రారంభం

అనంత బాల్సోతవం-3 ఉత్సపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. పిల్లల పండుగలా ఏటా జరుగుతున్న ఈ అనంత బాత్సోవం మొదటి రోజైన శుక్రవారం నాడు పెద్దఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వందకుపైగా పాఠశాలల నుంచి విద్యార్థులు 2050 మంది వరకు పాల్గొన్నారు. రెండు విభాగాల్లో జరుగుతున్న ఈ పోటీల్లో ఆకడమిక్‌లో 1130 మంది వరకు విద్యార్థులు పాల్గొనగా, 920 మంది వరకు కల్చరల్ పోటీల్లో పాల్గొన్నారు. మొదటి రోజు ప్రారంభ కార్యక్రమానికి దిశగా డీఎస్పీ ఎ.శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన ప్రారంభ కార్యక్రమానికి బాలోత్సవ కమిటీ అధ్యక్షురాలు కెఎం.షమీమ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ.శ్రీనివాసులు మాట్లాడుతూ బాలోత్సవాల పేరుతో ఏటా బాలోత్సవ కమిటీ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో ఎప్పుడూ చదువులేకుండా ఇతర ప్రతిభాపాటవాలను వెలికితీయడంతోపాటు, వాటిని ప్రోత్సహించేందుకు ఎంతగానో దోహదపడుతాయని చెప్పారు. ప్రముఖ న్యాయవాది రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాబోయే భవిష్యత్ పిల్లలదేనని వారు, ఆటపాటల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి, ఎల్‌కెపి కార్యదర్శి పద్మలత, పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగరాజు, బాలోత్సవ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి సావిత్రి, కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి జిలాన్, నాయకులు ఎజి రాజమోహన్, గోవింద రాజు, తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, అంకె శ్రీనివాసులు, యుటిఎఫ్ నాయకులు లింగమయ్య, రమణయ్య, కోటేశ్వరప్ప, నాగేంద్ర, ప్రముఖ కవి రచయిత కంబదూరు నబీరసూల్, మధుశ్రీ, చిలకూరి దీవెన, రోహిణి, శ్యామలమ్మ, రామాంజినమ్మ, హసీనా తదితరులు పాల్గొన్నారు.





వేషధారణలో చిన్నారులు..

ఆకట్టుకున్న ప్రదర్శనలు

ఒకవైపు అడకమిక్, మరోవైపు కల్చరల్ పోటీలు మొదటి రోజు జరిగాయి. అడకమిక్ పోటీలకు విద్యార్థులు అధికంగా మొదటి రోజు పోటీపడ్డారు. చిత్రలేఖనం, కార్టూన్, వ్యాసరచన, కథారచన, దినపత్రిక పఠనం, మెమోరీ టెస్టు, స్పెల్ బి, బేస్ట్ ఫ్రంవేస్టు, సైన్సు ఎగ్జిబిషన్‌లో అడమిక్ పోటీలు ఆర్ట్స్ కళాశాలలోని కామర్స్ బ్లాక్‌లో నిర్వహించారు. కల్చరల్ ఈవెంట్స్‌లో జానపద గీతాలాపన, దేశభక్తి గీతాలాపన, లఘునాటికలు, జానపద గీతాలాపన,విచిత్ర వేషధారణ ప్యాన్సీ డ్రెస్‌లు పోటీల్లో విద్యార్థులు పోటాపోటీగా సాగాయి.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న అధికారులు, బాలోత్సవ కమిటీ సభ్యులు

బాలోత్సవాలతో విద్యార్థులకు ఉపయోగం : డిఇఒ
-బహుమతులు అందజేత

అనంత బాలోత్సవాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని జిల్లా విద్యా శాఖ అధికారి కృష్ణయ్య తెలిపారు. ఈమేరకు అనంత బాలోత్సవంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డిఇఒ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆట పాటలు ఎంతో ముఖ్యమన్నారు. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత పెంపొందించడానికి అనంత బాలోత్సవం దోహదపడతాయన్నారు. చక్కని వేదికను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, పిల్లల తల్లి తండ్రులు, పాఠశాల యాజమాన్యం ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. డిఇఒతోపాటు బాలోత్సవం పోటీల న్యాయనిర్ణేతలు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈవెంట్స్‌లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులతోపాటు జ్ఞాపిక, మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంత బాలోత్సవం కమిటీ చైర్మన్ షమీమ్ షఫీవుల్లా, కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి జిలాన్, సహాయ కార్యదర్శి సావిత్రి, కమిటి సభ్యులు రమణయ్య, నాగేంద్ర, లింగమయ్య, గోవిందరాజులు, న్యాయ నిర్ణేతలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనా గురించి తెలుసుకుంటున్న వి.రాంభూపాల్



బాలోత్సవాన్ని తిలకిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజలు

పెరుగుతున్న వ్యసనాలు

పెరగని విముక్తి కేంద్రాలు



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

రోజురోజుకూ మత్తు పదార్థాలకు బానసలవుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ప్రధానంగా యువత దాని బారినపడి జీవితాలను కోల్పోతున్న పరిస్థితులున్నాయి. మద్యమే కాకుండా పొగాకు, గంజాయి, మాదక ద్రవ్యాలు, కొన్ని రకాల రసాయనాలను పీల్చడం వంటి వ్యసనాలు పెరుగుతున్నాయి. ఇందులో ప్రధానమైనది మద్యం, గంజాయి, మాదక ద్రవ్యాలు వినియోగించి ఆరోగ్యాలను సైతం కోల్పోతున్నాయి. ఇందుకు విరుగుడుగా వ్యసన విముక్తి కేంద్రాలు (డి అడిక్షన్ సెంటర్చు) ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటనలు చేసింది. కాని ఆచరణలో అవి ఆరంభశూరత్వాలుగానే మిగిలిపోయాయి. రెండేళ్ల క్రితం ప్రారంభమైన దశలోనే అవి ఆగిపోయాయి.

నియోజకవర్గానికి ఒకటి ఏర్పాటని ప్రకటన

వ్యసనాల్లో ప్రధానమైన మద్యం విక్రయాలను తగ్గించి వేస్తామని వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే ప్రకటించింది. అదే విధంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున వ్యసన విమక్తి కేంద్రాలు (డి అడిక్షన్ సెంటర్చు) ప్రారంభిస్తామని చెప్పింది. ఇందుకు అనుగుణంగా 2020 జూన్ ఒకటవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశ కింద 15 ప్రారంభించారు. ఇందులో ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం సర్వజన ఆసుపత్రి, హిందూపురం జిల్లా ఆసుపత్రిలో రెండు ప్రారంభించారు. ఈ రెండు కేంద్రాలకే విముక్తి కేంద్రాల ఏర్పాటు ఆగిపోయంది. ఇక ప్రారంభమైన ఈ కేంద్రాల్లోనూ అనంతపురం సర్వజన ఆసుపత్రిలోని కేంద్రమొక్కటి కొంత వరకు నడుస్తోంది. ఇక్కడ మాత్రమే డిఅడిక్షన్‌కు సంబంధించి ప్రత్యేకమైన సైక్రియాక్రటిక్ డాక్టర్‌ను నియమించారు. హిందూపురంలో ఆ డాక్టర్ లేకపోవడంతో కేంద్రం ప్రారంభానికే పరిమితమైంది. ఎందుకంటే డిఅడిక్షన్‌కు వైద్యమందివ్వాలంటే తప్పకుండా సైక్రియాటిక్ వైద్యులుండాలి. అది లేకుండా వైద్యమందివ్వడం సాధ్యమవదు. ఇవి లేకపోవడంతో ఇతర ప్రాంతాల్లో ఈ కేంద్రాలు ప్రారంభానికే పరిమితమయ్యాయి. నడుస్తున్న అనంతపురం సర్వజన ఆసుపత్రిలోనూ పదికి మించి బెడ్స్ లేకపోవడం గమనార్హం. రోజుకు ఇక్కడ 20 మంది వరకు మత్తుకు బానిసైన వారు వస్తుంటారు. ఇందులోనే ఇతర మానసిక జబ్బులతో వచ్చే వారినీ ఉంచుతున్నారు. దీంతో రోగులకు తగ్గట్టు బెడ్స్ లేకపోవడంతో ఇన్ పేషెంట్స్‌గా వచ్చే వ్యసనానికి బానిసైన వారికి వైద్యం అందించే పరిస్థితుల్లేవనే చెప్పాలి.

పెరుగుతున్న మద్యం అమ్మకాలు, కేంద్రాలు

వ్యసనాల్లో ప్రధామైనదిగా మద్యం అని చెప్పవచ్చు. సర్వజన ఆసుపత్రికి వస్తున్న వారిలో 90 శాతం మంది వారే ఉంటున్నారు. పది శాతం వరకు గంజాయి, రసాయానాలు వాడే వారు ఉంటున్నట్టు అక్కడి మానసిక వైద్యులు డాక్టర్ శశాంక్ తెలిపారు. మద్యం విక్రయాలు చూస్తే ప్రభుత్వం 2019లో తగ్గించేందుకు గట్టి చర్యలే చేపట్టింది. దుకాణాలను చాలా వరకు తగ్గించింది. ఆ తరువాత క్రమంగా పెంచుతూ పోతుండటం గమనార్హం. ఎలైట్ షాపుల పేరుతో విక్రయ కేంద్రాలను కొత్తగా ఏర్పాటు చేయడమే కాకుండా మద్యం బార్ల సంఖ్యను పెంచేసింది. దీంతో జిల్లాలో మద్యం అమ్మకాలు జోరు కూడా పెరుగుతోంది. మద్యం అమ్మకాల తగ్గించేందుకు చర్యలు తీసుకున్న క్రమంలో 2020 జిల్లాలో మద్యం అమ్మకాలు ఏడాదిలో రూ.900 కోట్ల వరకే పరిమితమైంది. ఇప్పుడు అది వెయ్యి కోట్లకు దాటి పోతోంది. ఇవి కాకుండా నాటుసారా, పక్క రాష్ట్రాల నుంచి వస్తున్న అక్రమ మద్యం అధికంగా ఉంటోంది.

నిరుపేదలకు ఇంటి పట్టాలిచ్చి ఆదుకోవాలి

సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు

ప్రజాశక్తి-శింగనమల

ప్రతి నిరుపేదకూ ఇంటి పట్టా ఇచ్చి ఆదుకోవాలని సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం బస్టాండ్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిదనవాడకు చెందిన ఎస్సీ మాదిగ కుటుంబ వాసులకు ఇంటి స్థలాలు, స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలని, సర్వేనెంబర్ 68లో ఒక్కో కుటుంబానికి మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా నిదనవాడలో ఇళ్లు లేక పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒక్కో కుటుంబంలో ఇద్దరు లేక ముగ్గురు పెళ్లిళ్లు అయినా ఒక్కో ఇల్లు మాత్రమే ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పేదలందరికీ ఇల్లు, ఇంటి స్థలాలు ఇస్తామన్న హామీ అమలు కావడం లేదని విమర్శించారు. మన జిల్లాకు 68,288, ఇళ్లు మంజూరయ్యాయని, అయితే పూర్తి అయినవి కేవలం 6045 ఇళ్లు మాత్రమే అన్నారు. కావున ప్రభుత్వం స్పందించి అర్హులందరికీ స్థలాలు మంజూరు చేయడంతోపాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్, మండల కార్యదర్శి సుంకన్న, నాయకులు ఎర్రిస్వామి, లక్ష్మీపతి, మేకల పెద్దన్న, బేల్దారి పెద్దన్న, ధనాంజనీలు, నాగరాజు, ఓబులరాయుడు, రామాంజనేయులు, తులసి, కుళ్లాయి, జమ్మన్న, నాగముని, గంగరాజు, వరలక్ష్మి, నాగరాజు, ఆది, తదితరులు పాల్గొన్నారు.




తహశీల్దార్ కార్యాలయ అధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు, నాయకులు

వాల్మీకి మహర్షి ప్రజలందరికీ ఆదర్శం

జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

రామాయణ రచయిత వాల్మీకి మహర్షి ప్రజలందరికీ ఆదర్శమని జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లలకు సైతం ఇట్టే అర్థమయ్యే రీతిలో రామాయనాన్ని రచించి గొప్ప వ్యక్తిగా వాల్మీకి మహర్షి కీర్తిగడించారన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి గొప్పదార్శనికుని, ప్రతి ఒక్కరూ ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అంతకుమునుపు పురవీధుల్లో వాల్మీకులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం మండల నాయకులు రామాంజనేయులు, శేఖర్, నాగేంద్ర, లచ్చప్ప, నాగరాజు, పడిగలప్ప, నాగేశ్వరరావు, ఆదిశేషు, ఎడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ మానికింద లిఖిత, మాజీ చైర్మన్ వీరాంజనేయులు, వాల్మీకి సంఘం నాయకులు ఈశ్వరయ్య, సాకే నరసింహులు, నారాయణస్వామి, వన్నూరప్ప, సుధాకర్, చంద్రప్ప. తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకి విగ్రహాన్ని ఆవిష్కరించిన జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, నాయకులు

కూలీలకు 'ఉపాధి' పనులు కల్పించాలి

సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు

ప్రజాశక్తి-శింగనమల

మండల వ్యాప్తంగా కూలీలకు ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని సిఐటి యు రాష్ట్ర నాయకులు ఓబులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ నిర్మలాకుమారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గతేడాది నాలుగైదు వారాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసి, ఏడాదిలో 200 రోజులు, పని దినాలు కల్పించడంతోపాటు రూ.600 కూలి ఇవ్వాలని, పెండింగ్ బిల్లు చెల్లించాలని, కూలీలకు పనిముట్లు, గంపలు అందజేయాలని కోరారు. అలాగే నిదలవాడకు చెందిన 200 ఎస్సీ కుటుంబాలకు, ఉల్లికల్లు, ఉల్లికంటి గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్, మండల కార్యదర్శి సుంకన్న, నాయకులు ఎర్రిస్వామి, మేకల పెద్దన్న, పెద్ద లక్ష్మీపతి, ధన, ఆంజనేయులు, నాగరాజు, ఓబుళరాయుడు, రామాంజనేయులు, తులసి, వరలక్ష్మి, జమ్మన్న, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.



ఎంపిడిఒ నిర్మలాకుమారికి వినతిపత్రం సమర్పిస్తున్న సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు, నాయకులు



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఆర్‌జెడి ప్రతాప్‌రెడ్డి, డిఇఒ కృష్ణయ్య

కెజిబివి, మోడల్ పాఠశాలల తనిఖీ

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

నగర శివారులోని రాప్తాడు కెజిబివి, మోడల్ పాఠశాలలను విద్యాశాఖ ఆర్‌జెడి బి.ప్రతాప్‌రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కెజిబివిలో రికార్డులను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. బాగా చదువుతున్న విద్యార్థినులకు పెన్నులు అందజేసి అభినందించారు. నేషనల్ గర్ల్ చైల్డ్ డేలో నిర్వహించిన పోటీల్లో మూడవ బహుమతి అందుకున్న విద్యార్థినిని అభినందించారు. అనంతరం అనంతపురం డిప్యూటీ డిఇఒ పద్మప్రియతో కలిసి కెజిబివిని తనిఖీ చేసి పరిసరాలు బాగుండటాన్ని చూసి ఎస్ఒ ముత్యాలమ్మని అభినందించారు. అలాగే ప్రధానమంత్రి నిర్వహించిన పరీక్ష పే చర్చ కార్యక్రమాన్ని వీక్షించారు. అక్కడి నుంచి మోడల్ పాఠశాలకు చేరుకుని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఇక్క ఓ విద్యార్థి పుట్టినరోజు సందర్భంగా పెన్ను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఎంఇఒ మల్లికార్జున, అనంతపురం ఎంఇఒ వెంకటస్వామి, డిసిఇబి సెక్రటరీ లోకేశ్వరరెడ్డి, ఎఎంఒ హరికృష్ణ, డిఇఒ కార్యాలయ ఎఎస్ఒ ఓబుళరెడ్డి, ఎపిఒ నాగరాజు, అసిస్టెంట్ సెక్టోరియల్స్ రవి, తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.

'అనంత' అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు

సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే అనంత

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం నగర పాలక సంస్థ పరిధిలో అభివద్ధి పనుల కోసం రూ.25 కోట్లు మంజూరయ్యాయి. ఈ మేరకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి శుక్రవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ నిధులతో నగరంలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణాలు చేయనున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనంతపురం నగర రూపురేఖల్లో మార్పువస్తోంది. ఇప్పటికే ప్రధాన రహదారుల పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. తాజాగా డివిజన్ల పరిధిలో పనులకు రూ.25 కోట్లు . నగర పాలక సంస్థ పరిధిలో అభివద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని గత ఏడాది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కలిసి విన్నవించారు. ఎక్కడెక్కడ పనులు చేయాల్సి ఉంటుందో పాలక వర్గం, అధికారులతో ప్రతిపాదనలు సిద్ధం చేయించి తీసుకెళ్లారు.

ఈక్రమంలో తాజాగా రూ.25 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు రావడంపై ఎమ్మెల్యే అనంత హర్షం వ్యక్తం చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్ల గతంలో ఎన్నడూ లేని విధంగా అనంతపురం నియోజకవర్గంలో అభివద్ధి పనులు చేపట్టామన్నారు. ఇప్పటికే కొన్ని పనులు పూర్తవగా, మరికొన్ని కొనసాగుతున్నాయన్నారు. వివిధ డివిజన్లలో పనులు చేయడం కోసం ప్రస్తుతం ఉత్వర్వులు వచ్చాయన్నారు. నగర ప్రజలు, పాలకవర్గం తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నవరత్నాల విలువ ప్రజలకు తెలుసు..

పదవి కోసమే లోకేష్ పాదయాత్ర - నగర మేయర్ మహమ్మద్ వసీం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నవరత్నాల పథకాల విలువ ప్రజలకు మాత్రమే తెలుసని.. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ఏం తెలుసు అని మేయర్ మహమ్మద్ వసీం ప్రశ్నించారు. శుక్రవారం నగరంలోని 12వ డివిజన్ పరిధిలో మొరార్జీ దేశాయ్ ప్రైమరీ పాఠశాల వద్ద స్థానిక కార్పొరేటర్ బాబా ఫక్రుద్దీన్ ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటేషన్‌ను మేయర్ ప్రారంభించారు. ముందుగా పాఠశాలను పరిశీలించి చిన్నారులతో ముచ్చటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా వినూత్నంగా స్థానిక కార్పొరేటర్ బాబా ఫక్రుద్దీన్ చేపడుతున్న కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయన్నారు. ప్రధానంగా పారిశుధ్యం అధ్వానంగా ఉంటున్న ప్రాంతాల్లో వాల్ పెయింటింగ్ వేయించడం, ప్లాంటేషన్ల ఏర్పాటు చేయడం ఇతర డివిజన్లకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. నగరంలో పారిశుధ్యం మెరుగు, ప్లాంటేషన్ల ఏర్పాటుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సిఎం జగన్ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారన్నారు. హిందూపురంలో ఎమ్మెల్యే బాలకృష్ణ నవరత్నాలు పథకాలు కావని.. రంగుల రత్నాలు అని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నవరత్నాల పథకాల విలువ బాలకృష్ణకు తెలియదని, కేవలం పేదలకు మాత్రమే తెలుసు అన్నారు. బాలకృష్ణ చెబుతున్న డైలాగులు సినిమాలకు మాత్రమే సరిపోతాయని, రాజకీయాల్లో సరిపోవన్నారు. బాలకృష్ణ ముందుగా ఒక ఎమ్మెల్యేగా ప్రజాస్వామ్య విలువలను పాటించాలని సూచించారు. ఐదేళ్ల టిడిపి పాలనలో అభివృద్ధి చేసి ఉంటే 23 స్థానాలకు ఎందుకు పరిమితమయ్యారని ప్రశ్నించారు. మూడున్నరేళ్ల పాలనలోనే సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా 1.20 లక్షల ఉద్యోగాల కల్పన, వైద్య రంగంలో పెద్దఎత్తున పోస్టుల భర్తీ, కానిస్టేబుల్ నోటిఫికేషన్ విడుదల వంటి ఉద్యోగాల నియామకాలు చేసినట్లు వివరించారు. దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న సిఎం జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. ఇకపోతే నారా లోకేష్ పాదయాత్ర ప్రజల కోసం కాదని.. ఆయన పదవి కోసం అని ఎద్దేవా చేశారు. ఆయన యాత్రను ప్రజలు పట్టించురేనే అవకాశం ఉండదన్నారు. రాష్ట్రంలో పార్టీలు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పాలన కొనసాగుతోందన్నారు. ప్రతిపక్షాల నేతలు ఎన్ని యాత్రలు చేసినా 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో వైసిపి అభ్యర్థులే విజయం సాధించి మరోమారు సిఎంగా జగన్ ప్రమాణస్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అనిల్‌కుమార్‌రెడ్డి, కమల్ భూషణ్, ఇషాక్, తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులతో మాట్లాడుతున్న మేయర్ వసీం

నగరంతో సమానంగా పంచాయతీల అభివృద్ధి

ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి


ప్రజాశక్తి-అనంతపురం

నగరానికి ధీటుగా పంచాయతీలను అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం రుద్రంపేట-1, సాయంత్రం 39వ డివిజన్లలో ఎమ్మెల్యే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమ విప్లవం కొనసాగుతోందన్నారు. పేదల సంక్షేమం కోసం ఆలోచించే ప్రభుత్వం తమదన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక సిఎం జగన్ చొరవతో అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. ఇప్పటికే అనంతపురంతోపాటు పంచాయతీల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులు దాదాపుగా పూర్తయ్యాయన్నారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పి ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, మేయర్ వసీం, జెడ్పిటిసి చంద్ర, ఎంపిపి వరలక్ష్మి, వైస్ ఎంపిపి బాలాజీ, సర్పంచి సుగాలి పద్మావతి, వైస్ సర్పంచి నరేంద్రరెడ్డి, స్థానిక ఎంపిటిసి ఓంప్రకాశ్‌రెడ్డి, 39వ డివిజన్ కన్వీనర్ చింతకుంట మధు, వివిధ కార్పొరేషన్‌ల డైరెక్టర్లు, కార్పొరేటర్లు, వైసిపి అనుబంధ సంఘాల నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మహిళను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అనంత

శింగనమల : పేదలను నమ్మించి మోసం చేయడానికి మాయగాళ్లు వస్తున్నారని.. తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి సూచించారు. శుక్రవారం మండలంలోని చిన్నజలాలపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడంతోపాటు పథకాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాదయాత్ర అని ఒకరు, వాహన యాత్ర అంటూ మరొకరు జనం మీద ప్రేమ ఉన్నట్లు నటిస్తూ వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామిరెడ్డి, వైసిపి యువ నాయకుడు ఆలూరు ఎర్రిస్వామి రెడ్డి, మండల కన్వీనర్ పట్నం నగేష్, ఎంపిపి యోగేశ్వరి, జడ్పీటీసీ, కంచిరెడ్డి సుధారెడ్డి, ఎంపిడిఒ నిర్మలాకుమారి, ఇఒఆర్‌డి శివనారాయణరెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బద్దూనాయక్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పద్మావతి

వాల్మీకులను మోసం చేస్తే ప్రభుత్వాన్ని కూలుస్తాం..

జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు అంకె ఈశ్వరయ్య, రాప్తాడు ఇన్‌ఛార్జి పవన్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం

వాల్మీకి బోయల స్థితిగతుల అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శామ్యూల్ ఆనంద్‌కుమార్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసి మోసం చేయాలని చూస్తే ప్రభుత్వాన్ని కూలుస్తామని జనసేన పార్టీ ఉపాధ్యక్షులు అంకే ఈశ్వరయ్య, రాప్తాడు ఇన్‌ఛార్జి పవన్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో వాల్మీకుల స్థితిగతులు, వాల్మీకుల అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన రిటైర్డ్ సెస్ అధికారి ఆనంద్‌కుమార్ నేతంలోని ఏకసభ్య కమిషన్ గురించి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ ప్రతిపక్షంలో పాదయాత్ర చేసిన సందర్భంగా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని, ఇందుకు మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే చర్చిస్తామని హామీ ఇచ్చి మోసం చేశరన్నారు. వైసిపి ఎంపీలు కేంద్ర పెద్దల దగ్గర వాల్మీకి, బోయల అంశపై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేకపోతున్నారని నిలదీశారు. ఇప్పుడు వాల్మీకుల బతుకులు కాలరాయడానికి శామ్యూల్ కమిటీ ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేయడం బాధాకరమన్నారు. నిజంగా వాల్మీకి, బోయల బతుకులు తెలియాలంటే రాయలసీమ ప్రాంతాల్లోని గ్రామాల్లో పర్యటించి వారి జీవన స్థితిగతులను పరిశీలించాలన్నారు. చాలామంది కుటుంబ పోషణ భారమై వలసలు పోతున్నారన్నారు. కావున వెంటనే ప్రభుత్వాలు స్పందించి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, లేనిపక్షంలో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, రాప్తాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి సాకే పవన్‌కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి విజయలక్ష్మి, బుక్కరాయసముద్రం మండల అధ్యక్షుడు ఎర్రిస్వామి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులు

లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని పూజలు

ప్రజాశక్తి-నార్పల

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ మండల టిడిపి నాయకులు ఆకుల విజయ్ కుమార్‌బాబు ఆధ్వర్యంలో శుక్రవారం సర్వమత ప్రార్థనలు చేశారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం, మసీద్, చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ బాబు మాట్లాడుతూ పోలవరం, అమరావతి పూర్తి కావాలన్నా, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలన్నా తిరిగి చంద్రబాబును సిఎంను చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపిపి తలారి తిప్పన్న, మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ సాలెహా, మాజీ ఎంపిటిసి వేణు, ఆకుల కిషోర్, సీనియర్ నాయకులు మదమంచి ప్రతాప్‌చౌదరి, మండల కన్వీనర్ ఎర్రినాగప్ప, ఎటుకూరి ప్రసాద్‌నాయుడు, రంగాపురం శ్రీరాములు, సర్పంచి కుళ్లాయప్ప, గూగూడు నరసింహులు, మైనుద్దీన్, మహబూబ్‌పీరా, టోపీవలి, బాలనాగి నరేష్, వడ్డే నాగేష్, బింగి విజయ్, విభూది రమేష్, ఆనంద్, గిడ్డా బాషా తదితరులు పాల్గొన్నారు.



నార్పలలో ప్రార్థనలు చేస్తున్న టిడిపి నాయకులు ఆకుల విజయ్‌కుమార్‌బాబు

నేరాలు ఘోరాలు

యువకుడు మృతి

పెద్దపప్పూరు : మండలం పరిధిలోని వెంగంపేట గ్రామానికి చెందిన చెన్నారెడ్డి కుమారుడు కులశేఖర్‌రెడ్డి (24) శుక్రవారం మృతిచెందాడు. ఎస్ఐ ఖాజాహుస్సేన్ మాట్లాడుతూ కులశేఖర్‌రెడ్డి మతిస్థిమితం సరిగా లేక తిరుగుతూ ఉండేవాడు. ఈనేపథ్యంలో ఉదయం 8:30 సమయంలో కదలకుండా పడిపోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ ఖాజాహుస్సేన్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. వెంటనే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

బెలుగుప్ప : మండల కేంద్రంలోని వివిధ ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అధికారుల్లు వ్యవసాయ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా గురుశ్రీ అగ్రి ఎంటర్‌ప్రైజెస్, శ్రీవెంకటేశ్వర ఆగ్రో సెంటర్లలో తనిఖీ చేసి ఎరువులు పురుగుల మందులు, రికార్డులను తనిఖీ చేశారు. అయితే దుకాణంలో ఉన్న గడువు తీరిన మందులను సీజ్ చేశారు. వీటి విలువ సుమారు రూ.35వేలు ఉంటుందని అధికారులు తెలిపారు. తర్వాత మందుల నాణ్యత పరీక్షించేందుకు మందులను ల్యాబ్‌కు పంపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సీఐ రామారావు, ఎఇ రవీంద్రనాథ్, వ్యవసాయ అధికారి పృథ్వీసాగర్, తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజు కొనసాగిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి పాదయాత్ర

పెద్దవడుగూరు : ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన ప్రజాసంక్షేమ పాదయాత్ర శుక్రవారం రెండోరోజు మండలంలోని వెంకటాంపల్లి, మల్లేనిపల్లి, లక్షుంపల్లి గ్రామాల్లో సాగింది. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గూడూరు సూర్యనారాయణరెడ్డి, శరబారెడ్డి, చితంబర్‌రెడ్డి, శేషారెడ్డి, వెంకస్వామిగౌడు, రంగస్వామియాదవ్, రామచంద్రారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, జడ్పిటిసి భాస్కర్‌రెడ్డి, నాగరాజు, బ్రహ్మానందరెడ్డి, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

ఉరవకొండ : విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డు పొందిన పట్టణానికి సంబంధించిన స్పెషల్ బ్రాంచ్ హెడ్‌కానిస్టేబుల్ చంద్రమోహన్, పోలీసులు కులశేఖర్‌రెడ్డి, ఓబులేసును జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగమల్లి ఓబులేసు ఆధ్వర్యంలో స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ హరినాథ్, రూరల్ సీఐ శేఖర్, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అల్తాఫ్, కరిబసప్ప జూనియర్ బాల, బాలికల కళాశాల సిరికల్చర్ విభాగం ఇన్‌ఛార్జి ప్రసాద్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఖాదర్, సుధాకర్‌రెడ్డి, జై కిసాన్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రథసప్తమి ఏర్పాట్లు పరిశీలన

ఉరవకొండ : మండల పరిధిలోని బూదగవిలో వెలసిన సూర్య దేవాలయంలో శనివారం నిర్వహించనున్న రథసప్తమి వేడుకల ఏర్పాట్లను దేవాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ రామాంజనేయులు శుక్రవారం పరిశీలించారు. వేడుకల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్లు, తాగునీటి సదుపాయాలు, భోజన ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణయ్య, దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ రామతులసి, ఉండబండ ఇఒ రమేష్, తాడిపత్రి ఇఒ సుబ్రమణ్యం, వైస్ ఎంపిపి నరసింహులు, గ్రామస్తులు ధనుంజయ, భీమేష్, శ్రీనివాసులు, ఎర్రిస్వామి, రామాంజనేయులు, సిద్ధరామప్ప, లింగన్న, ఆల బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

గుత్తి : పట్టణంలోని నిజామీ షాదీఖానాలో బుధవారం రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతుల పంపిణీ చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్ఆర్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో డాన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు నత్య పోటీలు జరిగాయి. కార్యక్రమానికి జెవివి మండల ప్రధాన కార్యదర్శి పి.వెంకటరామిరెడ్డి, కొరియోగ్రాఫర్ గోరా మాస్టర్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. సీనియర్స్ విభాగంలో సెయింట్ మేరీస్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం, శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు రెండవ స్థానం, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం మూడోవ స్థానం డాన్స్ పోటీల్లో నిలిచారు. విజేతలకు గోరా మాస్టర్, పి. వెంకట్రామిరెడ్డి, భగత్ సింగ్ కమిటీ నాయకుడు నిజామొద్దీన్, వైసీపీ నాయకుడు సురేష్‌బాబు బహుమతులు అందజేశారు.

ఘనంగా ఎలక్ట్రీషియన్ డే

గుత్తి : ఎలక్ట్రిషన్, ఎలక్ట్రానిక్స్, మోటార్ మెకానిక్స్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని గౌతమ్ పూరి కాలనీలో ఎలక్ట్రిషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వైసిపి జిల్లా నాయకులు క్రషర్ మధుసూదన్‌రెడ్డి హాజరై కేక్ కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిషన్ అండ్ మోటార్ మెకానిక్స్ సొసైటీ అధ్యక్షుడు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతా నియమాలు పాటించాలి

డీఎస్పీ యు.నరసింగప్ప

గుంతకల్లు : వాహనదారులు రహదారి భద్రతా నియమాలు పాటించాలని డీఎస్పీ యు.నరసింగప్ప సూచించారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని గాయత్రి ఫంక్షన్ హాలులో 1వ పట్టణ సిఐ రామసుబ్బయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు రహదారి భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలన్నారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ, మద్యం తాగి డ్రైవింగ్ చేయరాదని, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదన్నారు. ముఖ్యంగా అతివేగంగా వాహనాలు నడపకూడదన్నారు. మైనర్లు వాహనాలు నడిపినపుడు ప్రమాదాలు జరిగితే తల్లిదండ్రులు బాధ్యులు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మురహరి బాబు, సరస్వతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జోసెఫ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సారాబాయి, లెక్చరర్లు, మహిళా పోలీసులు, సుమారు 300 విద్యార్థులు పాల్గొన్నారు.

పుట్లూరు : జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని ఎ.కొండాపురం వద్ద ఎస్ఐ వెంకటప్రసాద్ అవగాహనక కల్పించారు. ముదుగా అనంతపురం-తాడిపత్రి హైవేపై వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

సినీనటి జమునకు నివాళి

అనంతపురం కలెక్టరేట్ : నగరంలోని పద్మశ్రీ ఘంటసాల సంగీత కళాభారతి ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని టవర్‌క్లాక్ వద్ద సినీనటి జమునకు నివాళులర్పించారు. ఇందులో భాగంగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ ఘంటసాల సంగీత కళాభారతి అధ్యక్ష, కార్యదర్శులు సురేష్‌బాబు, శ్రీరాములు, ట్రెజరర్ ఆదినారాయణ, శేషాద్రి, కేశవ, సూర్యనారాయణరెడ్డి, సుధారాణి, శ్రీదేవి, హైదర్‌వలి, అస్లాంబాషా, శ్రీనివాసులు, మునిరత్నం, విజయ్, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.



టవర్‌క్లాక్ వద్ద నివాళులర్పిస్తున్న ఘంటసాల సంగీత కళాభారతి సభ్యులు